పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


అందంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాల

ఏజీవర్సిటీ: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమి పాఠశాలను వీరు దత్తత తీసుకుని పూరాతన పాఠశాల భవనాని రోటరీ క్లబ్ కృషితో మరమ్మతులు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కావల్సిన బల్లలు, బెంచిలతోపాటు కావల్సిన అని రకాల వస్తువులను పాఠశాల యాజమన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషిగా ప్రతి ఒక్కరు సహాయం అందిచాలని రోటరీ క్లబ్ నాయకులు జీఈ అప్‌లైయిన్ సీనియర్ డైరెక్టర్ సౌరబ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు కావల్సిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన సౌరబ్‌కుమార్, డీజీ రామ్ ప్రసాద్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు, రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ రోటరీ క్లబ్ అధ్యక్షులు కూర శ్రీనివాస్‌బాబు, కార్యదర్శి జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

'అంకురం'లో సత్తా చాటిన విద్యార్థులు

శంషాబాద్ రూరల్: మండలంలోని పాల్మాకుల మోడల్ స్కూలు విద్యార్థులు ఇన్నోవేషన్ మరియు క్రియేటివిటీ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. నగరంలోని హైటెక్ సిటీలో టీ హబ్‌లో మంగళవారం జరిగిన 'అంకురం' స్టేట్ మీట్‌లో పాల్గొన్న విద్యార్థులు ఈకో ఫ్రెండ్లీ కస్టమైస్డ్ సెంటెడ్ క్యాండిల్స్‌ని తయారు చేసి ఈ బహుమతి గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. 20 పాఠశాలల నుంచి విద్యార్థులు పలు శాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచి వ్యాపార ఆలోచనలు మరియు ఎంటర్‌ప్రెన్యూర్ స్కిల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రిన్సిపాల్ అన్నారు.


మొదటి బహుమతి అందుకుంటున్న మోడల్ స్కూలు విద్యార్థులు

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, ప్రసన్న, రాణి, విద్యార్థులు నిఖిత, అంజలి, సుశీల, ప్రణవి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం


నోటు పుస్తకాలను పంపిణీ చేసిన వెంకటేశ్‌యాదవ్

మణికొండ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తాము అండగా ఉంటామని నార్సింగి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్, గోల్కొండ రిసార్ట్ ఎండీ సురేష్‌రెడ్డిలు అన్నారు. బుధవారం నార్సింగిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ వైస్ చైర్మన్ విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయగా.. గండిపేటలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గోల్కొండ రిసార్ట్స్ యాజమాన్యం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన కుటుంబాల వారే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారని, అలాంటి వారికి అండగా ఉండడం ఎంతో అవసరం అన్నారు. ఆయా పాఠశాలలను తాము దత్తత తీసుకుని ప్రతి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, బ్యాగులు తదితర మెటీరియల్స్‌ను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, నాయకులు గోపాల గణేష్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గోల్కొండ రిసార్ట్స్ యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

ముసురు నుంచి ఉద్యాన పంటలను రక్షించాలి

ఏజీవర్సిటీ: ప్రస్తుతం ముసురు వర్షాలకు రైతులు తమ ఉద్యాన పంటలను కాపాడుకోవల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తపడాలని దక్షిణ తెలంగాణ వాతావరణ అధికారి ప్రధాన శాస్త్రవేత్త దాక్ష పరిశోధన స్థానం డైరెక్టర్ సురేష్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఉద్యాన పంట రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. నిరంతర కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవడంతో పంటలకు నష్టం వాటిల్లుతుందని, పురుగులు, తెగుళ్ల బెడత ఎక్కువ అవుతుందని, దీని కోసం తక్షణమే చర్యలు చెపట్టాలని తెలిపారు. పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే తీసివేయాలన్నారు. కూరగాయల పంటలపై 13-0-45 లేదా 19-19-19 పోషక మందును 5 గాములు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. పంటల్లో, మొక్క మొదళ్ల దగ్గర మట్టిని తీసివేసి ఇనుము దాతువు లోపం కనిపిచినట్లైతే.. నిమ్మ ఉప్పు కలిపి పిచ్చికారి చేసుకోవాలన్నారు. ముసురు వర్షాలకు ఆకు పచ్చ, పక్షి కన్ను తెగులు వ్యాప్తి అధికమవుతుందని.. ఈ తెగుళ్ల నివారణకు కార్బెన్డజీబ్, మాంకోజెట్‌కలిసిన మందు 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారణకు ఆపర్ ఆక్సి క్లోరైడ్30 గ్రాములు, ప్లాంటబైసిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చని తెలిపారు. వీటితో పాటు పండ్ల తోటల గురించి, బూజుతెగులు నివారణలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. కూరగాయల పరిశోధన పరిశీలిన అధికారి డాక్టర్ అనిత కుమారి, పూల పరిశోధన స్థానం అధికారి డాక్టర్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం మున్సిపల్ కార్మికులు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల ఫేస్ స్కానర్ హాజరు పేరుతో కార్మికుల జీతాలకు కోతలు విధిస్తున్నారని... విధులు నిర్వహించినా కూడా టెక్నికల్ సమస్యలతో కార్మికుల జీతాలు కట్ అవుతున్నాయని మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన వేతనంతో కూడిన వారాంతపు సెలవులు గతంలో ఇచ్చినట్లు ఇవ్వకపోతే పోరాటాలు ఉధృత్తం చేస్తామన్నారు. గ్రేటర్ పరిధిలో పని


మాట్లాడుతున్న వనంపల్లి జైపాల్ రెడ్డి

చేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని.. కార్మికులకు పర్మినెంట్ చేసే వరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. రాజేంద్రనగర్ మండల కార్యదర్శి పి.ఆనంద్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎస్ఎఫ్‌లు అనిల్, ఎల్లప్ప, చందు, వినయ్, శ్రీకాంత్, జాషువా, రాజు పాల్గొన్నారు.

నిర్మాణరంగ సంస్థలో సంయుక్త విచారణ


టీం ఫోర్ నిర్మాణ సంస్థలో విచారణ చేస్తున్న అధికారుల బృందం

మణికొండ: బఫర్‌జోన్, కాలుష్య నిబంధనలు, మాస్టర్‌ప్లాన్ రోడ్డుకు భిన్నంగా నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు చేయటంతో బుధవారం అధికారుల బృందం సంయుక్తంగా విచారణ చేశారు. హెచ్‌ఎండీఏ సిటీ సహాయ ప్లానర్ కె.మాధవ రేణుక, గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్ బుధవారం ల్యాంకోహిల్స్ జీ సర్కిల్ పక్కనే పది ఎకరాలలో నిర్మాణంలో ఉన్న టీం ఫోర్ నిర్మాణ సంస్థలో పనులను పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రెసిడెన్షియల్ జోన్‌లో కాంక్రీంట్ మిక్సింగ్ ప్లాంట్‌లను ఏర్పాటు చేశారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వాతావరణం, గాలి కలుషితం అయ్యి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో చూపిన రోడ్డును సైతం కలుపుకుని నిర్మాణాలు చేస్తున్నారని అధికారులకు తెలిపారు. బుల్కాపూర్ నాలా బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేస్తున్నారన్నారు. దీంతో అధికారుల బృందం వాటిని పరిశీలించి, నిర్మాణరంగ సంస్థకు ఉన్న అనుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే కాంక్రీంట్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్టు గుర్తించారు. తమ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, అందుకు అనుగుణంగా రాబోయే రోజుల్లో సదరు సంస్థపై చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ విచారణలో రెవెన్యూ, ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మున్సిపల్, టౌన్‌ప్లానింగ్‌ల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

బండ్లగూడ: శివసాయినగర్ కాలనీలో బుధవారం మున్సిపల్ డివిజన్ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కాలనీల్లో స్థానికులతో కలిసి వన మహోత్సవంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తోడ్పడాలని కోరారు. సీనియర్ నాయకులు కృష్ణసాగర్, సిబ్బంది రామాంజనేయులు, యోగేశ్వర్, అరుణ, రమణారెడ్డి పాల్గొన్నారు.


కవేలిగూడ చౌరస్తాలో..



రోడ్డంతా గుంతలే!

అధ్వానంగా రహదారులు..వాహనదారులకు అవస్థలు

- రాకపోకలకు ఇబ్బందులు
- దృష్టి సారించని అధికారులు

శంషాబాద్ రూరల్: రోడ్లపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వివిధ రహదారులు అధ్వానంగా మారాయి. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. శంషాబాద్ నుంచి షాబాద్ వెళ్లే రహదారిలో ఉన్న గోతులు నరకప్రాయంగా మారాయి. కవేలిగూడ చౌరస్తాలో మూల మలుపు వద్ద ఉన్న గోతులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గోతుల్లో నీరు నిలిచి దారి కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. నర్కూడ గ్రామంలో పలు చోట్ల రోడ్డు గుంతలు పడి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డు మధ్యలో ఉన్న ఆలయం సమీపంలో రోడ్డంతా గుంతలుగా మారింది. చాలా కాలం నుంచి పరిస్థితి ఇలాగే ఉండగా వర్షాలతో మరింతగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేజీ.దొడ్డి దారిలో..

రాయన్నగూడ చౌరస్తా నుంచి కేబీ.దొడ్డి వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. ఈ రహదారి విస్తరణ పనులు కొంత దూరం వరకు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడి చిత్తడిగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఈ మార్గం పూర్తిగా బురదమయంగా మారింది. శంషాబాద్ నుంచి మొయినాబాద్ మండలానికి అనుసంధానంగా ఉన్న రహదారిపై నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. రోడ్డు అధ్వానంగా మారి ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

మరమ్మతులు చేపట్టాలి..



కవేలిగూడ చౌరస్తాలో రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. వర్షపు నీరు నిలిచి రోడ్డు దెబ్బతింటుంది. వరద నీటికి అడ్డుగా నిర్మాణాలు చేపట్టడంతో నీరు రోడ్డుపై నిలుస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి.

–మహేష్, రామంజాపూర్, శంషాబాద్

విస్తరణ పనులు పూర్తి చేయాలి..



కేబీ దొడ్డి సమీపంలో రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయి. పూర్తిగా మట్టి రోడ్డుగా ఉన్న ఈ దారిలో వర్షాకాలం ప్రయాణం చాలా కష్టంగా ఉంది. రోడ్డు విస్తరణతో పాటు ప్రస్తుతానికి తాత్కాలికంగా మరమ్మతులు చేస్తే బాగుంటుంది.

–సురేందర్‌రెడ్డి, మల్కారం, శంషాబాద్

వాహనాల తనిఖీలు


తనిఖీలు చేస్తున్న నార్సింగి ట్రాఫిక్ పోలీసులు

బండ్లగూడ: ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నార్సింగి ట్రాఫిక్ సిఐలు నిరంజన్‌రెడ్డి, కృష్ణలు తెలిపారు. నార్సింగి అప్పా చౌరస్తా వద్ద బుధవారం వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనాదారులు తమ పెండింగ్ చలానాలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. తనిఖీల్లో పట్టుబడితే వాహనాలను స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మట్, సీట్ బెల్ట్ తదితర వాటిని పెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో చలానాలను విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్‌గౌడ్ తదితరులున్నారు.

బోనాలకు ఘనంగా ఏర్పాట్లు



మణికొండ: ఆషాడమాసంలో గ్రామ దేవతలకు నిర్వహించే బోనాల ఉత్సవాలకు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్, మంచిరేవుల, గండిపేట, కోకాపేట తదితర గ్రామాలలో ఈనెల 28న బోనాలను నిర్వహిస్తున్నారు. నార్సింగి, ఖానాపూర్ గ్రామాలలో గురువారం నిర్వహిస్తున్నారు. వట్టినాగులపల్లి గ్రామాలలో ఆగస్టు 1, 2 తేదీలలో బోనాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాలను తోరణాలతో, విద్యుత్ దీపాలతో అందంగా తీర్చి దిద్దుతున్నారు. నార్సింగి, ఖానాపూర్‌లలో గురువారమే బోనాల పండగను నిర్వహిస్తుండటంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. బోనాలను తీసుకుని వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీలు, ఆలయ కమిటీలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నార్సింగిలో కౌన్సిలర్ కె. ఉషారాణి బుధవారం లక్ష్మమ్మ దేవాలయం వద్ద ఏర్పాట్లను పూర్తి చేయించారు.

ప్రయాణికుడి లగేజీ నుంచి విదేశీ కరెన్సీ చోరీ

శంషాబాద్ రూరల్: విమాన ప్రయాణికుడి లగేజీ నుంచి విదేశీ కరెన్సీ దొంగతనం జరిగిన ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన అక్బర్ మంగళవారం రాత్రి దుబాయ్ నుంచి విమానంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నాడు. అక్కడి నుంచి ఇంటికి వెళ్లి తన లగేజీని పరిశీలించాడు. అందులో విదేశీ కరెన్సీతో పాటు విలువైన వస్తువులు తస్కరణకు గురైనట్లు గుర్తించాడు. బుధవారం ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విమానాశ్రయంలో విమాన సిబ్బంది అతని లగేజీ నుంచి వీటిని దొంగిలించినట్లు.. అనుమానితున్ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

రోడ్లకు మరమ్మతులు చేస్తాం

మణికొండ: అలకాపూర్ టౌన్‌షిప్, బీఆర్ఎస్ ముందు, బీరప్ప దేవాలయం, లక్ష్మీప్రియ కాలనీలలో రోడ్లకు ప్యాచ్ వర్క్, వెడల్పు చేసే పనులను మున్సిపల్ ఏఈ సంజయ్ బుధవారం ప్రారంభించారు. రోడ్లపై ఏర్పడిన గోతులను పూడ్చి రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించారు. వాటికి త్వరలోనే శాశ్వత ప్యాచ్ వర్క్‌లను చేయిస్తామన్నారు. పుప్పాలగూడ బీరప్ప దేవాలయం వద్ద రోడ్డుకు పక్కనే విద్యుత్ స్థంభాలు ఉండటంతో విద్యుత్ ఏఈ జ్ఞానేశ్వర్‌ని పిలిచి సమస్యను వెల్లడించారు. రెండు రోజుల్లో విద్యుత్ స్థంభాలను తొలగిస్తామని ఏఈ హామి ఇచ్చారు. లక్ష్మీప్రియ కాలనీ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్త రోడ్డు వేస్తామన్నారు. రూ.48 లక్షలతో పనులు చేపట్టాలని తీర్మాణం చేయటంతో


రోడ్డు, విద్యుత్ పనులను పరిశీలించిన ఏఈలు సంజయ్, జ్ఞానేశ్వర్

టెండర్ పిలిచామని ఆయన పేర్కొన్నారు. వారం రోజుల్లో కొత్త రోడ్డు పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.రాజు, ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌ల ఆధ్వర్యంలో సభ్యులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను బుధవారం కలిసి ఎక్స్‌పోలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈనెల 26,27,28 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగుతున్న ఫొటో ఎక్స్‌పో వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్‌లు తమ ఉపాధిని కోల్పోకుండా అవసరమైన మెలకువలను పెంపొందించుకుని రాణించాలన్నారు. మణికొండ 19వ వార్డు కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రావణ్‌కుమార్, కిరణ్, ఫోటోగ్రాఫర్‌లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అడుగడుగున గుంతలు పడడంతో రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూడలేక తన స్వంత డబ్బు రూ. 5లక్షలు ఖర్చు చేసి మరమ్మత్తులు చేయించిన పార్టీ నాయకుడు ఉపేంద్రనాథ్‌రెడ్డిని బుధవారం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పట్ల అవగాహన ఉన్న వారే ప్రజా నాయకులుగా ఎదుగుతారని, అలాంటి వారిని ప్రజలు గుర్తించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ


ఉపేంద్రనాథ్‌రెడ్డిని సత్కరించిన కార్తీక్‌రెడ్డి

కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధన్‌రాజ్, కౌన్సిలర్‌లు నవీన్ కుమార్, వసంతరావు, డి. సీతారాం, లక్ష్మణ్ రావు, రేణుక, లతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి


వివిధ క్రీడా రంగాల్లో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

అత్తాపూర్: చదువుతో పాటు క్రీడా రంగంపై దృష్టి సారించాల్సిన అవసరం విద్యార్థులపై ఉందని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి రామిరెడ్డి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన మేరకు శిక్షా సప్తాహా ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ పట్టణ ఉన్నత పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో రామిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, స్వచ్ఛంద సంస్థ సభ్యులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్తాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుకుంటున్న శివాంషిక అండర్ -14 చెస్ పోటీల్లో రాణిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్న విషయాన్ని గుర్తుచేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మరో క్రీడాకారిణి నిఖిల్ జరీన్ బాక్సింగ్ పోటీలో రాణిస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తుందన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు ఏ క్రీడలపై ఇష్టం ఉంటుందో ఆ క్రీడపైనే ఆశక్తి చూపాలని సూచించారు. స్వప్న నేహాల్, సానియా మిర్జా, సింధు, సచిన్ టెండుల్కార్, ధోని, గోపించ్, విశ్వనాథ్, ఆనంద్, హైదరాబాద్ క్రికెటర్ సిరాజుద్దీన్ స్థాయికి ఎదగాలన్నారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమిక పాఠశాలల్లో ప్లే గ్రౌండ్స్ ఉన్నాయని పలువురు మాజీ విద్యా కమిటీ చైర్మన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునితా, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, నిర్మల, జ్యోతి, సుహాసిని, సుదర్శన్, జనార్ధన్ చారి, సురేష్ ముదిరాజ్ తదితరులున్నారు.

నేటి నుంచి కొండాపూర్‌కు రెండు ఆర్డినరీ బస్సులు

రాజేంద్రనగర్: ఈ నెల 25వ తేదీ నుంచి ఆరాంఘర్ నుంచి కొండాపూర్ (215) వరకు రెండు ఆర్డినరీ బస్సులను ప్రవేశపెడుతున్నట్లు రాజేంద్రనగర్ డిపో మేనేజర్ బద్రి నారాయణ తెలిపారు. ఈ సదవకాశాన్ని పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరాంఘర్ నుంచి కొండాపూర్‌కు బస్సులు ఉదయం 7:20, 8:20, 9:40, 10:50, 12:10, 13:20, 15:15, 16:25, 17:35, 18:45, 20:05, 21:15 గంటలకు బయలుదేరుతాయన్నారు. కొండాపూర్ నుంచి ఆరాంఘర్‌కు బస్సులు ఉదయం 8:30, 9:40, 10:50, 12:10, 13:20, 14:30, 19:55, 21:15, 22:25 గంటలకు బయలుదేరుతాయన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ బస్సు ప్రయాణికులు వినియోగించుకోవాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన లబ్ధిదారులకు మంగళవారం సీఎం ఆర్ఎఫ్ చెక్కులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పంపిణీ చేశారు. బండ్లగూడకు చెందిన మిద్దెల లావణ్యకు 60 వేలు, నాగుల విక్రమ్‌కు 25 వేలు, బైరాగిగూడకు చెందిన రాజుకు 27 వేల రూపాయల చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, నాయకులు గోకరి సురేష్‌గౌడ్, పాపయ్యయాదవ్, మద్దెల నాగేష్‌గౌడ్, ఎస్.సాయిబాబా తదితరులున్నారు.

19వ వార్డులో..

శంషాబాద్ రూరల్: మున్సిపల్ 19వ వార్డులో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అందజేశారు. లబ్ధిదారులైన ముగ్గురికి ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు


కేటీఆర్ జన్మదినాన్ని జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ముఖిద్ చందా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరగడం అసాధ్యమని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కుమార్, డివిజన్ యూత్ అధ్యక్షుడు రఘుయాదవ్, రాముయాదవ్, రాజేష్ యాదవ్ ఉన్నారు.

మొక్కలు పెంచడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు

బండ్లగూడ: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం 17వ డివిజన్‌లోని వికాస్‌నగర్ కాలనీలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటి పెంచాలన్నారు. మొక్కలు పెంచడం ద్వారా మానవుడి మనుగడకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఏసీపీ బాలాజీ

రాజేంద్రనగర్: ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రమాద రహిత వారోత్సవాలను బుధవారం రాజేంద్రనగర్ డిపోలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ బాలాజీ ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని, మద్యం సేవిస్తూ వాహనాలను నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, రాజేంద్రనగర్ డిపో మేనేజర్ బద్రీనాథ్, అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్, ఎస్‌టీఐ సుశీలతో పాటు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు

శంషాబాద్ రూరల్: మండలంలోని శంకరాపురం, సంఘీగూడ, పెద్దగోల్కొండ గ్రామాల్లో బుధవారం రైతులను జిల్లా వ్యవసాయధికారి గీతారెడ్డి కలిసి రుణమాఫీ వివరాలు సేకరించారు. ఆగస్టు 15 వరకు రూ.2లక్షల లోపు రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గీతారెడ్డి అన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయాధికారులకు తెలియజేయాలన్నారు. ఏడీఏ లీనా, ఏఓ కవిత, ఎంఈఓ రాఘవేందర్ పాల్గొన్నారు.